रही बात हाथ जोड़कर नमस्ते करने की तो यह अपना भाव स्पष्ट करने की बाह्य प्रक्रिया है । लोक व्यवहार में बुद्धि से, हृदय से एवं शरीर द्वारा नम्र करके 'नमस्ते' की प्रक्रिया को पूर्ण किया जाता है । आजकल तो भारतीय बच्चों पर पाश्चात्य शैली का प्रभाव बढ़ता जा रहा है । हाय, हैलो की संस्कृति पर करती जा रही है । अभिवादन शब्द के सही अर्थ को न समझकर अनभिज्ञ लोगों ने अर्थ का अनर्थ कर दिया है और अभिवादन को व्यक्त करने वाला 'नमस्ते' आंशिक रूप से दब गया है । इसके स्थान पर अभिवादन की दूषित परिपाटियों ने अपना प्रभाव जमा लिया । अभिवादन में हाथ से हाथ मिलकर नमस्ते बनता है तो यह कहना भी इन्हीं दूषित प्रणालियों में से एक है । हाय, यह शब्द सुनते ही तो ऐसा लगता है मानो किसी के मरने की खबर सुन ली हो और हेलो शब्द तो केवल टेलीफोन आविष्कारक की पत्नी का नाम है उसका कोई अर्थ तो निकलता ही नहीं । इसके अतिरिक्ति परस्पर हाथ मिलाने की प्रक्रिया में समय भी अधिक व्यय होता है एवं संक्रामक रोग भी प्रसारित हो सकता है । इंग्लैण्ड से प्रकाशित होने वाली पत्रिका 'न्यू इंग्लैंड जनरल ऑफ मेडिसन' में अनुभवी डॉक्टरों ने लोगों को अपनी राय देते हुए कहा है कि "सौ में से चालीस लोगों को जुकाम के कीटाणु हाथ मिलाने से ही पकड़ लेते हैं । इसलिए सदैव हाथ जोड़कर नमस्ते ही करें हाथ मिलाने वालों से सावधान रहें । वैसे भी हाथ जोड़कर 'नमस्ते' कहकर किए जाने वाले अभिवादन में जो आत्मीयता झलकती है वह अन्य में नहीं । पं. अयोध्याप्रसाद जी वैदिक मिशनरी के शब्दों में इसकी व्याख्या इस प्रकार है । With all the knowledge of my mind, with all the strength of my arms, with all the love of my heart, I bow to the should untot you, अर्थात् मेरे मस्तिष्क में जितना ज्ञान है, हाथों में जितनी शक्ति है और हृदय में जितना प्रेम है, उसे सबके साथ में आपकी आत्मी के प्रति नमन करता हूँ । हार्दिक, वैदिक एवं वैज्ञानिक अभिवादन 'नमस्ते' करने में जहाँ छुआछूत के विभिन्न रोगों से बचता हैं वहाँ इसके साथ किसी अज्ञात व्यक्ति से मिलते समय अधिक सुरक्षित भी रहता है । परमपिता परमात्मा को भी नमस्कार तो किया जाता है लेकिन हमारी आँखे उस समय बंद होती हैं, जब परमेश्वर का ध्यान करने के लिए, जो कि हाथ जोड़ने की बजाए यजन मुद्रा में या अंजलि मुद्रा में बैठकर आसानी से किया जा सकता है । लेकिन आज हमारे देशके पढ़े लिखे स्नातक हो या अनपढ़ या वेदों को आधार मानते हुए भी अनजान बनकर अपनी मनमानी करने वाले ढोंगी पण्डित या गुरुवादी सबने अपने-अपने हिसाब से अपना-अपना अभिवादन बना लिया जैसे जय राम जी की, राम-राम जी, जय सियाराम, हरि ओम् जय गोपाला जी, जय राधे-राधे, जय श्री कृष्णा, जय माता की, समाल वालेकुम, आदाब बर्ज, गुड-मॉर्निंग, गुड-नाइट, गुड-आफ्टरनून, जय गुरुदेव, राधास्वाम, धन-धन सतगुरू तेरा ही आसरा, आदि-आदि । यह सब प्रकार के अभिवादन व्यक्तिवाचक, क्षेत्रीयवाचक, वर्गवाचक हैं जो साम्प्रदायिकता व संकीर्णता एवं जातिवाद को उभारने वाले होने से देश व समाज के लिए एक अलगाववाद राष्ट्रीय रोग है, जिसका वायरस निरन्तर फैलता ही जा रहा है । आज हमारे देश को पुनः सोने की चिड़िया कहलाने के लिए राष्ट्रीय एकता व अखण्डता की जरूरत है जो उपरोक्त अभिवादनों के प्रयोग करने से खतरे में पड़ जाती है । विभिन्न अभिवादनों के प्रयोग में कुछ लोगों का कहना है कि यह तो अपनी-अपनी विचारधारा है, उनका यह कहना अनुचित है क्योंकि विचारों का टकराव व मित्रता में दरार पैदा करके अलगाववाद को ही उत्पन्न करता हैं "जो 'वसुधैव कुटुम्बकम्' वाली भारतीय संस्कृति का नाश कर देता है ।

और यदि मान भी लिया जाए राम, कृष्ण, राधे-२ आदि उपरोक्त अभिवादन पहले से चले आ रहे हैं तो क्या ये अभिवादन करने वाले लोग बता सकते हैं कि राम व कृष्ण के जन्म से पूर्व व उनके जीवनकाल में उनके माता-पिता किस शब्द का प्रयोग

कर अभिवादन करते थे। गुरुओं व ढोंगी पण्डितोंके द्वारा फैलाए गए अभिवादनों का भी उनसे पहले होना साबित ही नहीं हो सकता क्योंकि उनके द्वारा फैलाए गए अभिवादन भी उनके द्वारा फैलाए गए ढोंग के बाद ही पनपे। इसके अतिरिक्त उपरोक्त अभिवादनों के प्रयोग से सामने वाले व्यक्ति का सम्मान होता ही नहीं है। हम यह नहीं करें क्योंकि महापुरुषों राम, कृष्ण आदि का नाम नहीं लेना चाहिए परन्तु ऐतिहासिक समय स्थान व परिस्थिति का भी ध्यान रखना हमारा ही कर्त्तव्य है जय श्री राम करके हम यह तो दर्शाते हैं कि हम राम भक्त है या राम को अपना आदर्श मानते हैं लेकिन अपने आदर्श स्वरूप राम जैसे महान पुरुषों से सम्बन्धित सभी ऐतिहासिक जानकारी रखना भी हमारा कर्त्तव्य है, उदाहरण स्वरूप कहा जाता है कि राम ने रावण को मारा तो विजय दिवस के रूप में दशहरा त्यौहार मनाया जाता है और राम दीपावली पर घर-अयोध्या पर पहुँचे थे इसलिए दीपावली मनाई जाती है। लेकिन राम तो रावण को मारकर अगले दिन ही पुष्पक विमान में बैठकर अयोध्या पहुँच गए थे। तो अब दशहरा और दीपावली के बीच २० दिन का अंतर कैसे आ गया ? वस्तुतः मर्यादापुरुषोत्तम श्री राम चैत्र शुक्ल पक्ष प्रथम जिस दिन उनका राज्याभिषेक होना था १४ वर्ष का वनवास काटकर ठीक उसी दिन आयोध्या लौटे थे तो दीपावली कार्तिक अमावस्या को क्यों मनाई जाती है आदि-आदि अनके ऐसे प्रश्न है जिसको उठाना विषय से अलग होने वाली बात होगी। इसलिए उन पर न जाते हुए हमें अपने आदर्श महापुरूषों का आदर तो करना हीचाहिए लेकिन जब हम किसी से मिलते हैं तो उसका आदर करने के लिए राम और कृष्ण जिस संस्कृति का अनुमोदन करते थे उसी का अनुकरण कर 'नमस्ते' ही करना चाहिए और रही बात पढ़े लिखे लोगों द्वारा अंग्रेजी संस्कृति से प्रभावित होकर गुड-मार्निंग व गुड-इवनिंग आदि के प्रयोग की, जो ज़रा विचार करो कि गुड-मार्निंग करने वाले व्यक्ति ने यदि विदेश में (अमेरिका) रहने वाले अपने रिश्तेदार को प्रातः उठकर गुड-मार्निंग कहा तो क्या विदेशी रिश्तेदार या मित्र उसका मजाक नहीं बनाएगा ? क्योंकि जब यहाँ प्रातः उठकर गुड-इवनिंग कहा तो साथ में बैठे परिवार के लोग मजाक उड़ाएगे कि सुबह-सुबह गुड-मार्निंग की बजाए गुड-इवनिंग कह रहे हैं। पहली बात तो यह है कि गुड-मार्निंग का शाब्दिक अर्थ "अच्छी सुबह", गुड-आफ्टरनीन का 'अच्छी दोपहर' और गुड-इवनिंग का 'अच्छी शाम' ऐसा है, लेकिन ये जो दिन की बेलाओं की प्रशंसा है जबकि दिन ही ईश्वर द्वारा बनाया गया है जो सभी के लिए एक समान अच्छा है। इसमें मेरा अभिवादन तो है ही नहीं, दूसरी बात जिस संस्कृति का अनुकरण करने पर हमारा मजाक बन जाए उसका अनुसार क्यों करें ? इस प्रकार परस्पर अभिवादन के लिए जय सिया राम, राम-राम, जय श्री कृष्ण, राधे कृष्णा आदि कहने पर भी राम-कृष्ण आदि की जय तो होती है पर सामने वाले व्यक्ति का अभिवादन नहीं। आजकल हमारे सिखा भाई भी परस्पर 'सत् श्री अकाल' का प्रयोग कर अभिवादन करते हैं। जबकि 'गुरू ग्रन्थ साहिब' के अनुसार 'नमस्ते अजाते-नमस्ते अपाते' आदि का प्रयोग है जो 'नमस्ते' कहने का ही विधान है। यहाँ यह बात विचारणीय है कि दसों गुरु किस अभिवादन वाक्य का प्रयोग करते थे ? सच्चाई जो कि आज भी जनसाखियों से सिद्ध होती है यही है कि परस्पर मिलते समय सभी 'नमस्ते' ही करते थे। स्वयं को आर्य-हिन्दूस्तानी ही समझते थे, धोती पहनते थे और यज्ञपवीत (जनेऊ) भी धारण करते थे। अत्यंत दुःख व आश्चर्य की बात है कि यह सबकुछ उनके धर्म-ग्रन्थों में विद्यमान होते हुए भी वे अलगाववादी प्रकृति होने के कारण जानते हुए भी मानने से इन्कार करते हैं। 'सत् श्री अकाल' तो उनके द्वारा प्रयोग किया जाने वाला युद्धकालीन जयघोष है। जैसे मुसलमानों के द्वारा अभिवादन के लिए आदाब अर्ज या सलाम वालेकुम प्रयोग होता है लेकिन उनका युद्धकालीन जयघोष अल्लाह-उ-अकवर हैं। ठीक ऐसे ही युद्धकाल में हमारे महापुरूषों को आदर्श रखा जाता था और जय श्री राम कृष्ण, जय दुर्गा,जय मां काली तथा हर-हर महादेव आदि-२ जयघोषों को प्रयोग किया जाता था लेकिन मैंने पहले भी स्पष्ट किया है कि परस्पर अभिवादन के लिए हमें वैदिक संस्कृति के अनुसार 'नमस्ते' का प्रयोग करने पर परस्पर का भाव स्पष्ट होता है एक-दुसरे के प्रति समन का भाव दिखता है। जब दोनों और से इस प्रकार की नम्रता की अभिव्यक्ति हो तो प्रेम बढ़ेगा ही और परस्पर ज्ञान का आदान-प्रदान प्रारंभ होने का सिलसिला जारी हो जाएगा, जो मनुष्य का मुख्य उद्देश्य है।

सन् १९५३ ई. में जब भारत के प्रधानमंत्री पण्डित जवाहर लाल नेहरू डलेश वार्ता के अवसर पर अमेरिका में फोटोग्राफरों से निरन्तर हाथ मिलाने के कारण थक गए तो उन्होंने भी कहा कि हमें भारतीय ढंग से अभिवादन करना चाहिए। इसके अलावा भारतीय राजदूतों द्वारा विदेशों में विभिन्न समारोहों के अवसरों पर सर्वत्र 'नमस्ते' का ही प्रयोग होते हुए पाया जाता है। भारत के प्रधानमंत्री जब रूस की यात्रा पर गए थे तो उनके स्वागतार्थ मार्ग में पट्टियों पर 'नमस्ते' और 'स्वागतम्' ही लिखा था, जब रूस के प्रधानमंत्री खुश्चेव और प्रधान बुलगानिन भारत में आये थे तो उन्होंने सर्वत्र हाथ जोड़कर ही अभिवादन किया। जब अमेरिका में सर्वधर्म सम्मेलन हुआ तब विचार हुआ कि किसी एक अभिवादन को सर्व-मान्यता देकर फिर उसका प्रयोग किया जाए। इसके निर्णय के लिए वहाँ पर उस समय अनेकों मतावलम्बियों ने अपने-अपने अभिवादनों की व्याख्या, प्रशंसा व विशेषताएँ स्पष्ट की। उसी समय वहाँ पर भारत के प्रतिष्ठित वैदिक विद्वान पण्डित अयोध्या प्रसाद जी वैदिक रिसर्च स्कॉलर कोलकत्ता ने 'नमस्ते' शब्द को विशेषाताओं पर प्रकाश डाला और व्याख्या की जिसका परिणाम यह निकला कि कि यह 'नमस्ते' शब्द वहाँ पर सभी को इतना प्रिय लगा कि सर्व सम्मति से अभिवादन के रूप में केवल 'नमस्ते' को ही सबके द्वारा अपनाया गया। अतः हमें समस्त बेसिर पैर के अवैदिक अभिवादनों को त्याग कर भारतीय (अर्यावर्तीय) सनातन अभिवादन 'नमस्ते' का ही प्रयोग करना चाहिए।

# దౌహృదిని

## (ఋషుల దృష్టిలో గర్భిణీస్త్రీ)

-డా॥ కోడూరి సుబ్బారావు

*(గత సంచిక తరువాయి.....)*

**40వ సూత్రము :** గర్భవతియైన స్త్రీ దొంతుక కూర్చుండరాదు. మిక్కిలి ఎత్తైన, మిక్కిలి పల్లపు ప్రాంతములలో తిరుగరాదు. మల మూత్ర అపానవాయు వేగములను (తొందరలను) ఆపరాదు. శక్తికి మంచి పరిశ్రమించరాదు. కష్టమైన పనులు చేయరాదు. అతివేడి, అతి తీక్ష్ణమైన వస్తువులను సేవించరాదు. ఎక్కువ కాలము ఆకలితో నుండరాదు. ఆ విధముగా నున్న గర్భము కృశించుట గాని, శిశువు మరణించుటగాని గర్భస్రావముగాని జరుగవచ్చును.

**41వ సూత్రము :** గర్భమునకు దెబ్బ తగులుటవలన, గర్భమును గట్టిగా అదుముటవలన, మిక్కిలి లోతైన బావులు, లోయలు చూచుట వలన గర్భస్రావము జరుగవచ్చును. కాన వాటికి దూరముగా నుండవలెను. అధికముగా కుదుపును కిలిగించు వాహనములపై ప్రయాణము చేయరాదు. భయంకరమైన శబ్దములు గాని, దుఃఖమును, భయమును కలిగించు వార్తలను గాని వినరాదు. ఏ మాత్రము పరిశ్రమచేయక కదలక మెదలక పరుండుట కూడా మంచిది కాదు. అందువలన గర్భము లోని ప్రేగు శిశువు మెడకు చుట్టుకొని శిశువు మరణించ వచ్చును. అందుచే సామానన్య గృహ కృత్యములు, నడకవంటి వ్యాయామముచేయుట మంచిది. ప్రత్యేక వ్యాయామము కూడా వైద్యుల ద్వారా తెలిసికొని చేయుట మంచిది.

**42, 43వ సూత్రములు :** గర్భిణీ స్త్రీ నగ్నముగా తిరుగుట గాని, పరుండుట గాని చేసిన పిచ్చిపిల్లలు పుట్టుదురు. ఎక్కువ జగడములు చేయునట్టి క్రూరులు పుట్టుదురు. మైథునము చేసిన కాముకుడు పుట్టును. నిరంతరము శోకించుచుండిన అధైర్యవంతుడు, బలహీనుడు, అల్పాయుష్కుడు పుట్టును. ఇతరుల ధనమును దొంగిలించిన దొంగలు, సోమరులు, ద్రోహులు, సంఘ విద్రోహులు పుట్టుదురు. ఎక్కువ క్రోధము చేసిన ఎక్కువ కోప స్వభావము కలవారు పుట్టుదురు. అధిక నిద్రవలన సోమరులు, మూర్ఖులు, మందబుద్ధి కలవారు పుట్టుదురు. మద్యము సేవించిన వికలచిత్తులు, ఎక్కువ తీపి తినిన ప్రమేహ రోగులు (Diabetic) అధిక పులుపు తినిన చర్మ రోగులు, అధిక తిన్న అల్పవయసులోనే జుట్టు నెరిసిపోవు పిల్లలు పుట్టుదురు. అతి వేగముగా తినుచున్న దుర్బలులు, నపుంసకులు పుట్టుదురు. చేదు పదార్థములు తిన్న కృశాంగులు పుట్టుదురు.

**44వ సూత్రము :** పై సూత్రము గర్భిణీ స్త్రీ ఆహారము పుట్టబోవు సంతానముపై ఎటువంటి ప్రభావము కలిగించుచున్నదో తెలుపుచున్నది. ఈ సూత్రమునందు పురుషులు కూడ గర్భాధాన ప్రయోగ మంది కొన్ని నెలలు ఈ నియమము పాటించవలెననియు లేకున్న వారి వీర్యము పై విధమైన రోగ సంక్రమణకు గురియగుననియు హెచ్చరించుచున్నది.

సుశ్రుత సంహిత శరీర స్థానములోని పదవ అధ్యాయము పూర్తిగా గర్భిణీ స్త్రీ తీసుకొనవలసిన జాగ్రత్తలను, శిశు సంరక్షణను వివరించును. అందు రెండవ సూత్రము గర్భిణీ స్త్రీ ఆచరించవలసిన సామాన్యమైన నియమములను ఈ విధముగా తెలుపుచున్నది. "గర్భిణీ ప్రథమదివ సాత్ప్రభృతి నిత్యం ప్రహష్టా శుచ్యలఙ్కృతా శుక్లపసనా శాన్తి మఙ్గళ దేవతా బ్రాహ్మణగురుపరా చ భవేత్ . . . హృద్యం ద్రవమధుర ప్రాయం స్నిగ్ధం దీపనీయ సంస్కృతం చ భోజనం భోజయేత్ సామాన్యమేతదా ప్రసవాత్ ॥

(సుశ్రుత.శరీర. 10-2)

గర్భిణీ గర్భమును ధరించిన దినము నుండి ప్రతి దినము సంతోషముగా నుండవలెను. శుభ్రమైన తెల్లని వస్త్రములను ధరింపవలెను. శాంతమనస్కురాలు, అందరిమేలు కోరునది, దేవ బ్రాహ్మణ గురుజనులను ప్రీతితో సేవించునది కావలెను. మలినులు, వికృతరూపులు, హీనులు నగువారిని తాకరాదు. దుర్వ్యసనములకు, హృదయ విదారక దృశ్యములకు దూరముగా నుండవలెను. అందోళన కలిగించు విషయములను వినరాదు. పాసిపోయిన ఎండిన, వాసన వచ్చుచున్న ఆహారమును భుజించరాదు. ఎక్కువగా బయట తిరుగుట, పాడుపడిన గృహములలో నుండుట, శ్మశానములకు వెళ్లుట, వృక్షముల నీడలే విశ్రమించుట, కోపము తెచ్చుకొనుట, భయపడుట, ఎక్కువగా అరచుట మంచిది కాదు. ఇవి యన్నియు గర్భమునకు హానిని కలిగించును. ప్రతి దినము శరీరమునకు చక్కగా తైలము రాచుకొని, నలుగు పెట్టుకొని స్నానము చేయవలెను. శరీరమునకు ఆయాసము కలిగించు పనులు వర్జించవలెను. గర్భిణీ కఠినమైన ఆసన శయనాదులపై విశ్రమించరాదు. హితకరమైన, మధురమైన, స్నిగ్ధమైన అగ్నిదీప్తిని కలిగించు భోజన పానీయములు సేవించవలెను. ఇవన్నియు ప్రసవ పర్యంతము పాటించుచుండవలసిన సామాన్య నియమములు.

చరక సంహితలో శరీర స్థానము 4-18లో

"న మదకరాణి ఖాద్యాని అభ్యవహరేత్ । న యానం అధిరోహేత్ । న మాంసం అశ్నీయాత్ । సర్వేంద్రియ ప్రతికూలాశ్చ భవాన్ దూరతః పరివర్జయేత్ । యచ్చ అస్యత్ అపి కించిత్ స్త్రియః విద్యుః ।

"గర్భిణీ స్త్రీ మదకరములైన మత్తు పదార్థములు సేవింపరాదు. కుదుపును కలిగించు వాహనములలో పయనిఞచరాదు. మాంసమును తినరాదు. ఇంద్రియ ప్రతికూల భావనలు దూరము చేసికొనవలెను. అనుభవజ్ఞులైన స్త్రీల పరామర్శలను పాటించవలెను." అని చెప్పబడినది.

ఆధునిక విజ్ఞానము కూడ పై జాగ్రత్తలనన్నిటిని అంగీకరించును. పై వాటితో బాటు ఆధునిక వైద్యులు మరికొన్ని హెచ్చరికలు చేయుచున్నారు. అవి యేవనగా.

గర్భిణీ స్త్రీలు పొగ త్రాగరాదు. క్రిమిసంహారక మందులను (యాంటీబయాటిక్స్‌ను) వాడరాదు. నోరు, పండ్లు శుభ్రముగా నుంచుకొనవలెను. రక్తపోటు, రక్తహీనత కలుగకుండ జాగ్రత్తపడవలెను. తీవ్ర విరేచనకర

ఔషధములు, సీసము క్వినైన్, ఎర్గాట్ మొద లగు మందులను వాడరాదు. ధనుర్వాతము మొదలగు విపత్తులు జరుగకుండ ముందు జాగ్రత్తచర్యగా టీకాలు వేయించుకొనవలెను.

నేడు పోషకాహార లోపమువలన, వాతా వరణ కాలుష్యమువలన, జీవన పోరాటము లోని అలసటలవలన, మానసిక ఒత్తిడుల వలన గర్భిణీ స్త్రీలకు చాలారకముల బాధలు కలుగుచున్నవి. ముఖ్యముగా ప్రథమ గర్భిణీని ఎక్కువగా బాధించుచున్నవి. అందుచే గర్భిణీ స్త్రీని ఒక వైద్యురాలి పర్యవేక్షణలో నుంచుట ఎంతైనా అవసరము. నెల కొకసారి అయినా ఆ వైద్యురాలిచే పరీక్షచేయించుట అవసరము. రక్తపోటు పెరుగకుండ, ఒంటికి నీరు పట్టకుండ ఉప్పు కారములను మితముగా వాడవలెను. రక్తములో హేమోగ్లోబిన్ సరిగా ఉన్నది లేనిది పరీక్ష చేసుకొని అవసరమైన టానిక్కులను వాడుట మంచిది. రక్తములో సవాయివంటి వ్యాధి కలదేమో తెలిసికొను టకు (VDRL) వీ.డి.ఆర్.ఎల్. పరీక్షకూడా అవసరము. భార్యాభర్తల రక్తములో (RH Factor) ఆర్.హెచ్. అంశము ఉన్నదో లేదో అను విషయము తెలిసికొనుట మంచిది. అవసరమైన ఎడల రక్తము నెక్కించుటకై ఆమె రక్తము ఏ గ్రూపునకు చెందినదో తెలిసికొని ఉండుట మంచిది. (రక్తము A,B,AB,O) ఏ,బీ,ఏబీ,ఓ, అను నాలుగు గ్రూపులుగా నుండును.

మన శరీరములో 107 మర్మ స్థానము లుండుననియు అచట దెబ్బతగిలిన ప్రమాద ము జరుగుననియు ఆయుర్వేద గ్రంథము లందు హెచ్చరికలు గలవు. మర్మస్థాన మనగా మాంసము, సిరలు, స్నాయువుల (ఎముకలు, కీళ్ళు అనువాని యొక్క పరస్పర సంబంధ) సంయోగ స్థానములు. అట్టి స్థానములందు ప్రాణములు స్వభావముగనే విశేషముగా సంచరించుచుండును. అందువలన వాటికి దెబ్బ తగులుటవలన భ్రమము, ప్రలాపము, గర్భపతనము, ప్రమేహము మొదలగు నుపద్రవములు కలుగు అవకాశమున్నది. ఏ మర్మస్థానమునందు దెబ్బతగిలిన ఎటువంటి విపత్తి సంభవించునో సుశ్రుతమునందు చాలా వివరముగా వర్ణింపబడినది. వాటిని వైద్యులు తెలిసికొనుట మంచిది. ఇంతేగాక గర్భిణీ శారీరక ప్రభావము శిశువుపై ఎంతగా పడునో సుశ్రుతము శరీరస్థానము 3-17 ఈ విధముగా వివరించును.

**దోషాభిఘాతైర్గర్భిణ్యా యో యో భాగః ప్రపీడ్యతే ।**
**స స భాగశ్శిశో స్తస్యా గర్భస్థస్య ప్రపీడ్యతే ॥**

అనారోగ్యమువలన గాని ప్రమాదము వలన గాని గర్భిణికి ఏఏ అవయవములందు వేధన కలుగునో అట్టి వేదన గర్భమునం దుండు శిశువునకు అయా అవయవము లందు కలిగి అవి బలహీనపడును.

## గర్భములో పెరుగు శిశువు ఆరోగ్యముగా వృద్ధి జెందుటకు ఏఏ ఔషధములు అవసరము

ఆధునిక విజ్ఞానము ప్రకారము గర్భము లో పెరుగు శిశువు వృద్ధిచెందుటకు ప్రత్యేక ఔషధములు ఏమియు లేవు. బలకరమైన ఆహారముతో బాటు కాల్షియం, ఐరన్ మరియు విటమిన్‌లు గల టానిక్కులు తీసు కున్న సరిపోవును. కాని ప్రాచీన గృహ్య సూత్ర ములలో, ఆయుర్వేద గ్రంథములలో శిశువు యొక్క ధాతువృద్ధికి ఆహారముతోబాటు కొన్ని ఔషధములు కూడా చెప్పబడినవి. మహర్షి దయానందుడు తన "సంస్కారవిధి" యందు అశ్వలాయన గృహ్యసూత్రములలోని దిగువ రెండు సూత్రములను వివరించుచు :-

1) **"అథాస్యై మండలాగార ఛాయాయాం దక్షిణస్యాం నాసికాయా మజీతామోషధీం నస్త కరోతి"**

2) **ప్రజావజ్జీవపుత్రాభ్యాం హైకే ॥**

గర్భస్థితి కలిగిన రెండవ లేక మూడవ మాసమందు మఱ్ఱిఊడలను గాని, లేత ఆకుల ను గాని తీసుకొని వాటి రసమును కుడి ముక్కుపుటముతో లోపలకు పీల్చింపజేయ వలెను. మరియు పుష్టికరములైన తిప్పసత్తు, బ్రాహ్మీ కలిసిన ఔషధములను తినిపించవలె ననెను.

అథర్వ వేదములోని మరికొన్ని ప్రమాణ ములు ఇచ్చుచు మహర్షి దయానందుడు "సంస్కారవిధి" యందు భార్యాభర్తలు ముందు గనే ఆరోగ్యవంతులై బలవంతులు పుష్టివంతు లు కావలెనని ఉపదేశించెను. అవి ఏవనగా :

**1) ఓం శమీమశ్వత్థ అరూఢస్తత్ర పుంసవనం కృతమ్**
**తద్వై పుత్రస్య వేదనం తత్ స్త్రీష్వాభరామసి ॥**
**2)ఓం పుంసి వై రేతో భవతి తత్ స్త్రియామను షిచ్యతే ।**
**తద్వై పుత్రస్యవేదనం తత్ ప్రజాపతి రబ్రవీత్ ॥**
**3)ఓం ప్రజాపతిరనుమతిః సినీవాల్యచీక పత్ ।**
**స్త్రైమాయమన్యత్ర దధత్ పుమాంస మదధదిహ ॥**

(అథర్వవేదము 6-11-1,2,3

పై మంత్రములలో గర్భస్థ శిశువు పుష్టి కొరకు ముందుగా భార్యభర్తలు ఆరోగ్యవం తులు పుష్టివంతులునై గర్భధారణ జరుపవలన నియు అట్టివారి సంతానమే బలపుష్టులను బొందు ననియు ఉపదేశించబడినది. భార్యా భర్తలు ముందు మంచి బుద్ధిని, పుష్కలమైన అన్నధనములను, ప్రజోపకార సమర్థతను బొంది, సంతానవంతులు కావలయుననియు ఉపదేశింపబడినది.

మఱ్ఱిచెట్టు సుశ్రుత సంహితలో "న్యగ్రోధ" అను పేరుతో చెప్పబడెను. ఇది వ్రణములను మాన్పుటకు, విరిగిన ఎముకలు అతుకు కొనుటకు, రక్తపిత్తములను పోగొట్టుటకు, స్త్రీల యోని దోషములను దూరము చేయుట కు ఉపయోగపడు నని చెప్పబడినది. తిప్ప తీగ, జ్వర నాశకము, పిత్త, కఫములను, దురదను, అరుచి, వమన, తృషాదాహ ములను పోగొట్టును, మలబద్ధకమును దూరముచేయును. గర్భావస్థలో కలుగు అన్ని ఉపద్రవములకు ఇది ప్రముఖమైన ఔషధ ముగా వర్ణించబడినది.

ఆయుర్వేద గ్రంథములలో కొన్ని సిద్ధౌష ధములు కూడా కనబడుచున్నవి.

**సూ : "లబ్ధగర్భాయాశ్చ ఏతేమ అహఃసు లక్ష్మణావట శుంగ సహదేవా విశ్వదేవా నామన్యతమామ్ క్షీరేణ అభిమత్య త్రీంశ్చ తురో వా బిందూన్ దద్యాత్ దక్షిణే నాసాపుటే పుత్రకామాయై న చ తాన్ నిష్ఠీవేత్ ॥**

(సుశ్రుత శరీర స్థానం 2-32)

స్త్రీ గర్భము ధరించి యుండగా లక్ష్మణ పంజి, మఱ్ఱిచిగ్గు, సహదేవి, జిబిలిక అను వానిలో దేనినేని ఆవుపాలతో నూరి మూడు లేక నాలుగు చుక్కలు స్త్రీయొక్క కుడిముక్కు నందు నశ్యము చేయించవలెను. అవి గొందు కలోనికి వచ్చి వికారము కలిగించినను ఉమ్మివేయరాదు. లోపలికి మ్రింగవలెను. ఈ శ్లోకము నకే 'వామే దుహితృ కామాయై' అని

అధిక పాఠముకూడా కొన్ని గ్రంథములందు కలదు. అనగా స్త్రీ సంతానము గోరు స్త్రీకి పై ఔషధమును ఎడమ నాసికా పుటములో వేయవలెనని యర్థము.

శ్వేత కటేరి యొక్క మూలమును రసము తీసి ముక్కులో పోయవలెననియు, కమలపత్ర ములు, నీలకమల పత్రములు, మఱ్ఱి చిగుళ్ళ ను మెత్తగానూరి నశ్యము చేయవలెననియు, శాలిధాన్యమును పిండి విసిరి ఉడుకబెట్టుచు దాని నుండి వచ్చు ఆవిరిని గర్భిణీ స్త్రీచే పీల్పించవలె ననియు, ఆ గంజిని వంచి చల్లారిన పిదప ముక్కులో పోయవలె నను నిటువంటి ప్రయోగములు అచ్చటచ్చట కనబడుచున్నవి.

పై ఔషధ ప్రయోగము లన్నియు పురుష సంతానము కలుగుట కొరకు చేయు ప్రయత్న ములని కొందరి అభిప్రాయము. ఆధునిక వైద్యులు కూడా మగపిల్లలు కలుగుటకు సోడియం, పొటాషియం గల చిక్కుళ్ళు, బంగా ళాదుంపలు, అరటిపండ్లు గర్భిణీ స్త్రీచేత ఎక్కువగా తినిపించవలె నని చెప్పుచున్నారు. ఆడపిల్లలు కలుగుటకు కాల్షియం, మెగ్నీషి యం గల పాలు, వెన్న, నెయ్యి మొదలగునవి తినిపించవలెనని కొందరి అభిప్రాయము. ఈ ఆహారములు గర్భము ధరించిన పిదప గాక గర్భము ధరించక ముందు స్త్రీ పురుష లిరువు రిచేత తినిపించి వారి క్రోమోజోములలో మార్పులు కలుగుచున్నవేమో పరిశోధించ వలసి యున్నది.

ఇంతవరకు అందిన విజ్ఞానము ప్రకార ము గర్భస్థితి అయిన తదుపరి ఔషధములవల నగాని, ఆహారము వలనగాని మనము కోరిన మగ, ఆడ సంతానము కలుగుట సాధ్యము కాదు. ఆ ప్రయత్నములన్నియు ముందుగనే చేయవలెనని మా అభిప్రాయము. పుంసవన సంస్కారముయొక్క ముఖ్యోద్దేశ్య ము, అది గర్భములో పెరుగు శిశువుల పుష్టికొరకే గాని పుత్రుల కొరకు కాదు. ఇంతేగాక గర్భములో ప్రవేశించిన జీవుని గుణస్వభావములను బట్టి ఆడ, మగ లేదా నపుంసక సంతానము కలుగును. చరక సంహిత ఈ విషయమును మరింత స్పష్టపరచును.

''తద్యథా–క్లైబ్యం భీరుత్వమ వైశారద్యమనవస్థానమథో గురుత్వ మసంహననం శైథిల్యం మార్దవం తథాయుక్తాని చాపరాణి స్త్రీ కరాణి, అతో విపరీతాని పురుష కరాణి, ఉభయ భాగావయవా నపుంసక కరాణి ॥ (చరక. శరీర. 3–15)

భావము : స్త్రీ పురుష సంబంధమగు విశేష భావములు ఆత్మ వలనను, పంచ భూతముల వలనను కలుగును. అట్లు కలుగు భావము లలో ఏ భావము లధికముగా నుండునో వాని ననుసరించి స్త్రీ గాని, పురుషుడు గాని, నపుంసకుడు గాని జన్మించును. ఎట్లనగా ధీరత్వము లేకపోవుట, భీరుత్వము, మోహ ము, స్తిమితము లేకుండుట, అధో భాగము నందు గురుత్వము, దృఢత్వము లేకుండుట, శిథిలత్వము, మృదుత్వము మొదలగు భావము లవలన స్త్రీ జనించును. వీటికి వ్యతిరేకము లైన భావముల వలన పురుషుడు జనించును. స్త్రీ, పురుష భావముల రెండింటి కలయిక వలన నపుంసకుడు జనించును.

అయితే గర్భస్థాపన జరిగిన పిమ్మట కూడా మగ సంతానము కొఱకు ఎన్నెన్నో ప్రయత్నములు, ప్రయోగములు జరిగినట్లు మన వివిధ ప్రాచీన ఆయుర్వేద గ్రంథము లలో కనబడును. వారి అనుభవములో అవి ఫలించినట్లు కూడా చెప్పబడినది. చరక సంహిత ఈ విషయమును వివరించుచు యిట్లు చెప్పును.

తయోః కర్మణా వేదోక్తేన వివర్తన ముపదిశ్యతే ప్రాగ్వ్యక్తీభావాత్ ప్రయుక్తేన సమ్యక్, కర్మణాం హి దేశకాల సంపదు పేతానాం నియతమిష్టఫలత్వం, తథేతరేషా మితరత్వమ్। తస్మాదాపన్న గర్భాం స్త్రియమభిసమీక్ష్య ప్రాగ్వ్యక్తీ భావాద్గర్భస్య పుంసవన మస్యై దద్యాత్– గోష్ఠే జాతస్య న్యగ్రోధస్య ప్రాగుత్తరా భ్యాం శాఖాభ్యాం శుఙ్గేఽనుపహతే అనాదా ద్వాభ్యాం ధాన్యమాషాభ్యాం సంపదుపేతా భ్యాం గౌరసర్షపాభ్యాం వా సహ దధ్ని ప్రక్షిప్య పుష్యే పిబేత్, తథైవాపరా జ్జీవ కర్షభ కాపా మార్గ సహచర కల్కాంశ్చ యుగపదేద్వైకశో యథేష్టం వా–ప్యుప సంస్కృత్య పయసా కుడ్యకీటకం మత్స్యః కోద్రం చోదకాఞ్జలౌ ప్రక్షిప్య పుష్యేణ పిబేత్, తథా కనకమయాన్ రాజతానాయసాంశ్చ పురుషకానశ్నివర్ణానణు ప్రమాణాన్ దధి పయస్యుదకాఞ్జలౌ వా ప్రక్షి ప్యపిబేదనవశేతః పుష్యేణ, పుష్యేణైవచ పిష్టస్య పచ్యమానస్యోష్మాణ ముపాఘ్రాయత్ స్యైవ చ పిష్టస్యోదక సంసృష్టస్య రసం దేహళీ మునని ధాయ దక్షిణే నాసాపుటె స్వయమాసి ఞ్చేతిచునా, ఇతి పుంసవనాని, యచ్చాన్యదపి బ్రాహ్మణా బ్రూయు రాప్తా నా పుంసవన మిష్టం తచ్చానుష్ఠేయమ్ ॥

(చరక శారీర 8–18,19)

గర్భమునకు లింగ భేదము వ్యక్తమగుటకు పూర్వమే ఆయుర్వేదము నందుచెప్పబడిన కర్మను చక్కహా ప్రయోగించినచో కోరిన విధ ముగా స్త్రీగాగాని, పురుషుడుగాగాని మార్పు చెందించు అవకాశమున్నది. అవి దేశ కాల ముల కనుకూలమైనచో కోరిన ఫలితములు కలుగును. వ్యతిరేకములైనచో ఫలితములు కలుగవు. అందుచే లింగభేదము వ్యక్తమగు టకు పూర్వమే (6 వారముల లోపే) గర్భిణీ స్త్రీకి ఈ పుంసవనము పుత్రులకొఱకు చేయింపవలెను. ఎటులనగా గోవులను కట్టి వేసెడి స్థలములో మఱ్ఱిచెట్టు యొక్క తూర్పు కొమ్మకుగాని, ఉత్తరపు కొమ్మకు గాని యున్నట్టి రెండు మంచి చిగుళ్ళను తెచ్చి రెండు మినుప గింజలతో గాని, రెండు తెల్ల ఆవగింజలతో గాని కలిపి పెరుగునందుంచి పుష్యమి నక్షత్రముతో కూడినట్టి దినము నందు గర్భిణీ స్త్రీ పానము చేయవలెను.

2) జీవకము, ఋషభకము, ఉత్తరేణి, ములుగోరింట వీని అన్నిటి యొక్క గాని, ఒక్కొక్కదాని యొక్క గాని లేదా కొన్నిటి యొక్కగాని కల్కములను గ్రహించి పాలతో కలిపి పానము చేయించవలెను.

3) కీటకముచే గోడపై నిర్మింపబడిన గూడును గాని, మత్స్య కోద్రముగాని దోసిలి పరిమాణముగల ఉదకము నందుంచి పుష్యమి నక్షత్రముతో కూడిన దినము నందుగాని త్రాగించవలెను.

4) బంగారముతోగాని, వెండితోగాని, ఇనుముతోగాని, అగ్నివర్ణము కలిగిన (బహుశః కాలిన) పురుష విగ్రహములను దోసిలి పరిమాణముగల పెరుగునందు గాని ఉదకమునందుగాని ముంచి దానిని పుష్యమి నక్షత్రమునందు పూర్తిగా పానము చేయించ వలెను.

5) మరొరక ప్రయోగ మేమన పై ప్రయోగములలో చెప్పబడినట్టి మూలికలను

ముద్దగానూరి పుష్యమి నక్షత్ర దినమునందు ఆ ముద్దను ఉడకబెట్టుచు దానియొక్క ఆవిరిని గర్భిణిచే అఘ్రాణింపజేయవలెను. లేదా వాటి రసమును తీసి వడగట్టి ఆ రసములో దూది పింజను ముంచి గర్భిణీ స్త్రీ స్వయముగా తన కుడి నాసికా రంధ్రములో పిండుకొన వలెను. అది లోపలకు యింకుటకొఅకు తలను గడపపై వెనుకకు వాలునట్లు పెట్టి ఈ క్రియ చేయవలెను. ఇట్టి పుంసవన విధులు మరి కొన్ని కూడ గలవు. వైద్యులు, విద్వాంసులు, ఆప్తులు చెప్పినట్టి ప్రయోగ ములు కూడా అనుకూలముగా నున్నచో ఆచరింపవచ్చును.

వద్లూరు (కామారెడ్డి) ఆర్షగురుకుల ఆచార్యులు పం. వేదవ్రత్ మీమాంసక్ గారు పురుష సంతానము కొఅకు శివలింగ బీజములను మగలేగ కలిగిన ఆవుపాలతో సేవించు ఒక విధానముస్త్ర చెప్పుదురు. దానివల్ల ఇందూరు మండలములో పెక్కురకు ఫలితములు కలిగినవి. ఈ ఫలితములన్నియు కాకతాళీయములా ? లేక మూలికల ప్రభావమా ? పరిశోధించవలసి యున్నది. ముఖ్యముగా ఈ ప్రయోగము లన్నియు "ప్రాగ్వ్యక్తభావాత్' గర్భస్థ శిశువునకు లింగబేధము ఏర్పడక పూర్వమే చేయవలె ననుట మరువ రాదు. గర్భస్థాపన జరిగినది మొదలు రెండు నెలలవరకు ఈ అవ్యక్తావస్థ ఉండునని మన ఆయుర్వేద గ్రంథములలో గలదు. కాని, ఆధునిక గర్భవిజ్ఞానము (Embriology) ఈ స్థితి ఆరు వారముల వరకు మాత్రమే ఉండునని చెప్పును.

This stage (which belongs to the middle of second month) of formation is often termed indifferent stage, but it is quite possible to distinguish the sex even now Nevertheless, and even earlier, the fundamental arrangements of these simple parts is the same for both sexes at this time, and in this way may be said to be indifferent.

- Manual of embriology by J.E. Trager

కాన, గర్భస్థాపన జరిగినట్లుతెలిసిన వెంటనే ఈ ప్రయోగములు చేసిన ఫలించ వచ్చును. పరమేశ్వరుని ఈ అద్భుత సృష్టిలో మూలికల ప్రభావము కూడా అద్భుతమే. ఆధునిక విజ్ఞానమున కందనిదే.

## బిడ్డ ధాతుశక్తి పెరుగుటకు తీసికోవలసిన ఆహారము :

ఆధునిక వైద్య విజ్ఞానము గర్భిణీ స్త్రీ యొక్క జీర్ణశక్తి ననుసరించి పుష్టికరమైన ఆహారములను, టానిక్కులను సూచించును. రోగనిరోధక శక్తి పెరుగుటకు బిడ్డ పుట్టిన తదుపరి కొన్ని రకముల టీకాలను ఇవ్వవలసి యుండు నని చెప్పును. ఇంతకు మించి ప్రత్యేక మూలికలను గాని ఆహారములను గాని సూచించదు. కాని, మన ఆయుర్వేద గ్రంథములలో గర్భిణీ స్త్రీ ఆహారమును గూర్చిన విస్తృత వర్ణనలు కనబడును. అందు కొన్నిటిని ఇచ్చట ఉదహరించు చున్నాము.

**"విశేషతస్తు గర్భిణీ ప్రథమద్వితీయ తృతీయ మాసేషు మధురశీతద్రవ ప్రాయమా హారము పసేవేత. విశేషతస్తు తృతీయే షష్టికౌదనం పయసా భోజయేచ్చతుర్థే దద్నా, పఞ్చమే పయసా, షష్ఠే సర్పి షేచేత్య కే. చతుర్థే పయోనవనీత సంసృష్టమాహార యేజ్జాఙ్గల మాంస సహితం హృద్యమన్నం భోజయేత్. పఞ్చమే క్షీరసర్పిః సంసృష్టం షష్ఠే స్వదంష్ట్రా సిద్ధస్య సర్పిషో మాత్రాం పాయయే ద్యవాగూం వా సప్తమే సర్పిః పృథక్పర్ణ్యాది సిద్ధమేవమా ప్యాతే గర్భః । అష్టమే బదరోదకేన బలాతిబలా శతపుష్పాపలల పయోదధి సిద్ధమేవమా ప్యాయతే గర్భః । అష్టమే బదరోద కేన బలాతిబ లాశతపుష్పావలల పయోదధి మస్తు తైలలవణ మదనఫలమధు ఘృత మిశ్రేణాస్థాపయేత్పు రాణ పురీషశుద్ధ్యర్థమనులో మనార్థం చ వాయోః తతః పయోమధుర కషాయ సిద్ధేన తైలేనానువాసయేదనులోమే హి వాయౌ సుఖం ప్రసూయతే నిరుపద్రవా చ భవతి, అత ఊర్ధ్వమ్ స్నిగ్ధాభి ర్యవాగూ భిర్జాఙ్గల రసై శ్చోపక్రమేదా ప్రసవకాలా దేవముపక్రాన్తా స్నిగ్ధా బలవతీ సుఖమను పద్రవా ప్రసూయతే ॥** (సుశ్రుత శరీర. 10-4)

గర్భిణీ స్త్రీ మొదటి, రెండవ, మూడవ నెలల యందు మిక్కిలి మధురముగా, శీతలముగా, ద్రవముగా నుండు ఆహారమును సేవించవలెను. ముఖ్యముగా మూడవ మాసమునందు ఆరువది దినములకు ఫలించు వరి అన్నమును పాలతోడను, నాలుగవ మాసమందు పెరుగు తోడను, అయిదవ మాసమందు పాలతోడను, ఆరవ మాసమందు నేయితోడను భుజింప వలయు నని కొందరు వైద్యాచార్యులు అభిప్రాయము. నాలుగవ మాసము నందు పాలు, వెన్న వీనితో మిశ్రమమైనట్టియు జాంగల మాంస యుక్తమగు నట్టిదియు ప్రియమై నట్టిదియు నైన అన్నమును భుజింపవలెను. అయిదవ మాసము నందు పాలు, నెయ్యి వీనితో గూడిన అన్నమును భుజించవలెను. ఆరవమాసము నందు పల్లేరు కషాయముతో సిద్ధము చేయబడిన ఘృతమును గాని, జావను గాని పానము చేయించవలెను. ఏడవ మాసము నందు నేలగుమ్ముడు, ఆముదపు వేరు, గలిజేరు మొదలగు పృథక్పర్ణ్యాదుల వ్రేళ్ళ కషాయముతో సిద్ధము చేయబడిన ఘృతమును త్రాగించవలెను. దీనివలన గర్భము వృద్ధి చెందును. ఎనిమిదవ మాసము నందు గర్భిణికి నిలువ ఉన్న ప్రాత మలశుద్ధి కొరకును, వాతము అనులోమముగా సంచరించుటకును రేగుపండ్ల కషాయము నందు చిన్న పెద్ద ముత్తువ పులగము, పెద్ద సదాప మాంసము (పాలతో జేసిన ఒక పదార్థ విశేషము), పాలు పెరుగు, మీగడ, నూనె, సైందవలవణము, మ్రంగకాయులు, తేనె, నెయ్యి వీనిని కలిపి నిరూహవస్తి (ఎనిమా) జేయవలయును. పిమ్మట పాలు, మధుర ద్రవ్యములు వీని కషాయముతో సిద్ధము జేసిన తైలముచే అనువాసన వస్తిని జేయవలెను. ఈ ఉపచారముల వలన వాతము అను లోమ గమనము గలదై ఉపద్రవములు లేక గర్భిణి సుఖముగా ప్రసవించును. ఎనిమిదవ మాసము గడచిన పిదప స్నిగ్ధమైన జావ, జాంగల మాంసరసము వీనితో ప్రసవకాలము వరకు నుపచరించిన ఎడల గర్భిణీ స్నిగ్ధతను బలమును కలిగినదై ఉపద్రవములేక సుఖముగా ప్రసవించును. ఇచట జాంగల మాంసరసమును సేవించ వలయునను మాటలు కనపడుచున్నవి. ఇదే గ్రంథమున మరొకచోట **'న మాంసమ శ్నీయాత్' - గర్భిణి మాంసమును సేవించ రాదు.** అను నిషేధము స్పష్టముగా గనబడు చున్నది. అందువలన ఇచట మాంస పదము నకు గల అనేక అర్థములలో ప్రకరణమును బట్టి పండ్లగుజ్జు అని గాని లేక పాలతో చేసిన ఒక విశేష పదార్థము అని గాని అర్థము చెప్పుకొన వలెను.

...మిగితాది తరువాయి సంచికలో

# వైదిక ధర్మోపదేశములు

## గాయత్రి రామాయణము

-చలవాది సోమయ్య

*(గత సంచిక తరువాయి.....)*

వేదంలో 23 అక్షరాలతో ఉన్న నిచృద్ గాయత్రీ ఉన్నప్పటికి కొందరు ఈ మంత్రం లోని మూడు అక్షరాలు గల "వరేణ్యం" పదాన్ని నాలుగు అక్షరాలు గల "వరేణియం" పదంగా చెబుతూ గాయత్రి 24 అక్షరాలు కలిగిన మంత్రం అంటారు. వాల్మీకి రామాయణం 24 వేల శ్లోకాలు కలదని ప్రతి వెయ్యి శ్లోకాలకు మొదటి శ్లోకం వరుసగా గాయత్రీ మంత్రంలోని ఒక్కొక్క అక్షరం గల పదంతో ఆరంభమవుతుందని, కనుక వాల్మీకి రామాయణానికి మూలాధారం గాయత్రీ మంత్రమేనని కొందరు చెబుతారు. రామాయణంలోని మొదటి శ్లోకం గాయత్రీ మంత్రం లోని మొదటి అక్షరం "త"తో మొదలవుతుంది. "ఉప స్వాధ్యాయ నిరతం .........." అని, గాయత్రిలోని చివరి అక్షరం "యాత్" రామాయణంలోని చివరి వెయ్యి శ్లోకాలను మొదటి శ్లోకం "యా" మేవ రాత్రిం శత్రుఘ్నః ............." అని "యా"తో మొదలవుతుంది.

అయితే ''రామాయణ విశేషాలు'' శ్రీసురవరం ప్రతాపరెడ్డి గారు, "గాయత్రి-రామాయణం" వ్రాసిన పండిత శ్రీరామశర్మ ఆచార్యగారు కూడ రామాయణంలోని ప్రతి వెయ్యి శ్లోకాలను లెక్కబెట్టి అందులోని మొదటి శ్లోకానికున్న మొదటి అక్షరాన్ని గాయత్రీ మంత్రంలోని అక్షరాలకు పోల్చి చూడగా కొన్ని చోట్ల అవి సరిపోవడం లేదని అన్నారు. ఇలా జరగడానికి కారణం కాలగతిలో కొందరు రామాయణంలోని కొన్ని శ్లోకాలు తీసివేయడం లేదా కొన్ని కలపడం వల్లనేనని కూడ వారు వ్రాశారు. మొత్తం మీద రామాయణానికి గాయత్రీ మంత్రానికి అవినాభావ సంబంధం ఉన్నదని మన పూర్వులు చెబుతూ వచ్చారు.

### స్త్రీలు, శూద్రులు కూడ గాయత్రిని జపించ వచ్చును :

ఇటువంటి మహిమాన్వితము, భగవద్దత్తము, వేదమంత్రము నయిన గాయిత్రి మంత్రాన్ని స్త్రీలకు శూద్రులకు ఉపదేశింపరాదని, వారా మంత్రాన్ని స్మరింపరాదని చెప్పేవారు కూడ ఉన్నారు. ఇది అజ్ఞానం, పక్షపాతం, స్వార్థ బుద్ధితో చెప్పేమాట తప్ప సత్యంకాదు. స్త్రీ, పురుష, కుల, మత, ప్రాంత, దేశ ప్రసక్తి లేక మానవమాత్రులందరూ ఈ మంత్రాన్ని జపించవచ్చును. భగవంతుడిచ్చిన అన్న జల, వాయు, అగ్ని మున్నగు పదార్థాలను సర్వులు అనుభవిస్తున్నట్లే భగవంతుడిచ్చిన జ్ఞాన భండారమైన వేదము కూడ అందరి ప్రయో జనం, ఉన్నతికొఱకు యివ్వబడిందని భగవంతుడే చెబుతుండగా అజ్ఞానంతోను, పక్షపాతంతోను, కుత్సితము స్వార్థబుద్ధితోను స్త్రీ, శూద్రులకు వేదాధికారంలేదు గాయత్రిని వారు జపించరాదు అని చెప్పివారి మాటలను మనం ఎందుకు గౌరవించాలి ? చూడండి వేదం ఏమి చెప్పిందో

**యథేమాం వాచం కల్యాణి మావదాని జనేభ్యః బ్రహ్మ ।**
**రాజన్యాభ్యాం శూద్రాయ చార్యాయ చ స్వాయ చారణాయ ॥** -యజు. 26-2

ఈ కళ్యాణ కర్తమైన వేద వాక్కులను జనేభ్యః - మానవమాత్రులందరికి ఉపదేశిస్తున్నాను-అజనులెవరో కూడ స్పష్టంగా మంత్రంలో లెక్కించడం జరిగింది. బ్రహ్మ-బ్రాహ్మణులు, రాజన్యః - క్షత్రియులు, శూద్రాయ-శూద్రులు, అర్యాయ-వైశ్యులు స్వాయ-వీరికి సంబంధించిన వేదాన్ని ఉపదేశిస్తున్నాను అలాగే మీరూ అందరికి ఉపదేశించండి అని భగవంతుడే వేదం ద్వారా మనలను ఆదేశించుతున్నప్పుడు కాదనడానికి మనమెవరము ? ఈ మంత్రంలో పేర్కొనబడిన బ్రాహ్మణ, క్షత్రియాది వర్ణస్థులను పుట్టుకను బట్టిగాక వారి వారి గుణకర్మ లను బట్టి నిర్ణయించడం వైదిక సంప్రదాయ మని పాఠకులు గమనించగలరు. "చాతుర్వ ర్ణం మయా సృష్టం గుణకర్మ విభాగశః" - గీత. 4-13 గుణకర్మలనుబట్టి నాలుగు వర్ణాలను విభజిస్తున్నాన్నాడు కృష్ణుడు గీతలో.

కనుక గాయత్ర్యాది వేదమంత్రాలను స్త్రీ, శూద్ర భేదం లేక అందరూ పఠించవచ్చునని మనకు పై వేదమంత్రాధారంగా తెలుస్తుంది. వాల్మీకి రామాయణంలో కౌసల్య అగ్నిహోత్రం చేసిందని, జానకి సంధ్య చేయడానికి నదికి వెళ్ళిందని చెప్పే శ్లోకాలున్నాయి. చూడండి.

**సాక్షౌమ వసనా హృష్టా నిత్యం వ్రత పరాయణా ।**
**అగ్నిం జుహోతి స్మతదామన్త్రవత్కృ మంగళా ॥**

-వా.రా.అయో.కాం. సర్గ 20-శ్లో॥ 15.

శ్రీరాముడు వనవాసానికి బయలుదేరే ముందు తల్లియైన కౌసల్యతో చెప్పి వెళదామని ఆమె ఉండే అంతఃపురానికి వెళతాడు. అపుడు 'నిత్యం వ్రతపరాయణి అయిన కౌసల్య పట్టు వస్త్రాలను ధరించి ప్రసన్న చిత్తంతో వేద మంత్రాల నుచ్చరించుతూ అగ్నిహోత్రం చేస్తూ ఉన్నది.

**సంధ్యాకాల మనాః శ్యామా ధ్రువమేష్యతి జానకి।**
**నదీం చేమాం శివజలాం సంధ్యార్థేవరవర్ణినీ ॥** -వా.రా.సుం.కాం. సర్గ 74-50 శ్లో॥

ఆంజనేయుడు లంకా నగరంలో సీతను వెదకుచు సాయం సంధ్యా సమయమవడం గమనించి తనలో 'సంధ్యా సమయమయింది గనుక ఈ పవిత్ర నదీజలాల్లో స్నానమాడి సంధ్యచేసికోడానికి సుందరవర్ణ అయిన జానకి తప్పకుండ యిక్కడికి రాగలదు అని అనుకుంటాడు.

పై ఆధారాలను బట్టి స్త్రీలు వేదమంత్రాల నుచ్చరిస్తూ యజ్ఞం చెయ్యడానికి గాయత్ర్యాది మంత్రాలను స్మరిస్తూ సంధ్య చెయ్యడానికి అర్హులేనని మనకు విదితమౌతుంది.

ఇక శూద్రుల విషయంలో ఋగ్వేదం ప్రథమ మండలంలోని 116వ సూక్తానికి ఋషి కక్షీవంతుడు, ఇతడు అంగరాజ మహిషి (పట్టపురాణి) యొక్క దాసీపుత్రుడు, అతి శూద్రుడు, ఇలాగే నవమ మండలం 76వ సూక్తానికి కూడ అతడే ఋషి. ఆ కక్షీవంతుని పుత్రుడు శబరుడు దశమ మండలం 169వ సూక్తానికి ఋషి. కక్షివంతుని పుత్రిక ఘోష దశమ మండలం

లోని అనేక సూక్తాలకు ఋషిక, ఈమెకాక అదితి, గోదా, నదీ, యమీ, శశ్వతీ, సరమా, ఊర్వశీ, ఆత్రేయీ మొ॥ విదుషీమణులు మంత్ర ద్రష్టలు-మంత్రాలను గ్రహించిన వారుగా వేదాలల్లో కనబడుతున్నారు. ఇతరా పుత్రుడు ఐతరేయుడు దాసీ జన్ముడు. ఇతడు ఐతరేయ బ్రాహ్మణగ్రంథాన్ని రచించాడు. ఇలా ఎందరో శూద్రులు, అతిశూద్రులు అయిన స్త్రీ పురుషులు వేదాల నెరిగి వేదాలను ప్రచారం చేసిన వారున్నారు. కనుక స్త్రీ శూద్రులు వేదం చదువవచ్చునా ? లేదా ? వారు యజ్ఞోపవీతం ధరించవచ్చునా ? లేదా? గాయత్రీ మంత్రాన్ని స్మరించవచ్చునా ? లేదా ? అని సందేహించవలసిన పనిలేదు. 19వ శతాబ్దంలో యుగపురుషుడుగ జన్మించిన మహర్షి దయానంద సరస్వతి పుణ్యమా అని మరుగునబడిన వేదాలు మరల వెలుగు లోనికి వచ్చాయి. ఇపుడు స్త్రీ, శూద్ర భేదం లేక మానవ మాత్రులెల్లరు వాటిని చదివి మననం చేసికొని తమతమ జీవితాలను భస్మం చేసికొనే అవకాశం కలిగిందని పాఠకులు గ్రహింతురుగాక !

### గాయత్రికి ఆకారము లేదు :

మరొక విషయం. కొందరీ నాడు గాయత్రికి ఒక స్త్రీ మూర్తి ఆకారం కల్పించి ఆమె గాయత్రీదేవి అని చెబుతూ ఆమెను గాయత్రీ మంత్రంతో ఉపాసించాలని చెప్పడం జరుగుతున్నది. ఇది కూడ వేదవిరుద్ధమైనదే. వేదంలో ఎక్కడా భగవంతునికి ఆకారం ఉన్నదని గాని, స్త్రీ పురుష ఆకృతులను కల్పించి భగవంతునికి మారుగా ఆయామూర్తులను ఉపాసించమని గాని చెప్పబడలేదు. మూర్తి పూజలు, ప్రాకృతిక జడ పదార్థాలను ఉపాసించడం మొ॥ ఆచారాలు మహాభారత యుద్ధానంతరం వేదాలు వేదసిద్ధాంతాలు ప్రచారంలో లేక మరుగున బడిన మధ్యకాలములో జనుల్లో వ్యాపించాయి. మనపూర్వ మహర్షులెవ్వరూ భగవంతునికి ఆకారాలు కల్పించి ఆయా మూరులను ఉపాసించినట్లుగా మన చారిత్రక గ్రంథాలైన రామాయణాది ప్రాచీన గ్రంథాల్లో ఎక్కడాచూడము. బౌద్ధ జైనమత ప్రభావాల వల్ల మూర్తి పూజలు వ్యక్తి ఆరాధనలు వైదికులలో వ్యాపించినాయని అవి మొదట లేవని అవి అవైదికమని మహర్షి దయానందులు నిర్ ద్వంద్వంగా ప్రకటించి యున్నారు. కనుక గాయత్రికి ఒక స్త్రీ మూర్తి ఆకారం కల్పించడం, షోడశోపచారాలు చేయడం వంటివి ఆ వైదికమని పాఠకులు గుర్తింతురుగాక ! ప్రపంచ సృష్టి స్థితిలయ కారకుడు, సర్వ వ్యాపకుడు సర్వశక్తివంతుడు అయిన పరమేశ్వరోపాసనకు సంబంధిం చిందే గాయత్రీమంత్రంగాని మూర్తి పూజకు సంబంధించింది కాదని పాఠకులు గుర్తించగలరు.

### గాయత్రి సూర్యోపాసనకు సంబంధించిన మంత్రం కాదు

గాయత్రీ మంత్రంలోని సవితా శబ్దానికి వేద నిఘం టువు సాధారణ నిఘంటువుల్లో చాలా అర్థాలివ్వబడినాయి, ఆ అర్థాలు యివి-జగదీశ్వరుడు, సూర్యుడు, తండ్రి, ఐశ్వర్యం కలవాడు, ఉపదేశకుడు, విద్వజ్జినుడు, రాజు, శిల్పి, అర్కవృక్షము, ఇంద్రుడు, శివుడు మొ॥వి, కాని గాయత్రీ మంత్రము లోని సవితా పదానికి జగత్కర్తయైన పరమేశ్వరుడనే అర్థం తీసుకోవాలిగాని సూర్యుడని అర్థం తీసికొని సూర్యుని ఉపాసించడంగాని, గాయత్రిని స్మరిస్తూ సూర్యునికెదురుగా అర్ఘ్యం వదలడంగాని సరికాదు. మనంచూచే సూర్యుడు జగత్కర్త అయిన పరమేశ్వరుడు సృష్టించిన కోటానుకోట్ల సూర్యుల్లో ఒకడు. (మనం ఆకాశంలో చూచే నక్షత్రాలన్నీ సూర్యుళ్ళే) అంతేగాని అతడు సృష్టికర్తకాడు. ఈ సూర్యుడొక జడపదార్థం. దానికి జ్ఞానం లేదు. అది జ్ఞానప్రదాత కాదు. సూర్యుడు భగవంతుని నియమాన్ని నను సరించి మండుతూ తిరుగుతున్న ఒక అగ్ని గోళం. అందుకనే కఠోపనిషత్తులో యిలా చెప్పబడింది.

భయాదస్యాగ్ని స్తపతి భయాత్తపతి సూర్యః ।
భయా దింద్రశ్చ వాయుశ్చ మృత్యుర్ధావతె పంచమః ॥ -కఠ. 6-3

ఆ పరమేశ్వరుని భయంవల్లనే అగ్ని దహిస్తున్నది. సూర్యుడు తపించుతున్నాడు. ఆకాశంలో విద్యుత్తు - మెరుపు మెరుస్తున్నది. వాయువు వీస్తున్నది. అయిదవదయిన మృత్యువు ప్రాణులను గ్రసించడానికి - మ్రింగడానికి పరుగెత్తుతున్నది. అని ఉపనిషత్తు వర్ణించింది. కనుక సూర్యాది జడ పదార్థాలు ఈశ్వర నియమానన్నుసరించి వాటి వాటి కార్యాలను చేస్తున్నవిగాని వాటికి స్వాతంత్ర్యంగాని జ్ఞానంగాని లేదు. గాయత్రీ మంత్రంలో బుద్ధిని-జ్ఞానాన్ని ఇవ్వమని భగవంతుని ప్రార్థించడం జరుగుతుంది కనుక జ్ఞాన ప్రదాత అయిన పరమేశ్వరోపాసనకు సంబంధించిందే గాయత్రీ మంత్రం కాని సూర్యోపాసనకు సంబంధించింది కాదని సులభంగానే పాఠకులు గుర్తించగలరు.

### గాయత్రీమంత్ర విశిష్టతను గూర్చి మనపూర్వులు, నవీనులు వెలువరించిన అమూల్య అభిప్రాయములు :-

1) గాయత్రీ పఠనము భవబంధములను భేదించగలది (విశ్వామిత్రమహర్షి)

2) గాయత్రీ పఠన పాపులను కూడ పవిత్రులుగా చేయును (వశిష్ఠమహర్షి)

3) గాయత్రీయే తపము, యోగము, సాధనము (మహాదేవశివుడు)

4) గాయత్రీ మంత్రము పాపములను పారద్రోలునట్టిది (యజ్ఞవల్క్య మహర్షి)

5) గాయత్రీ పఠనము బ్రహ్మసాక్షాత్కారము నిచ్చును (భారద్వాజుడు)

6) గాయత్రీ మంత్ర పఠనము బ్రహ్మ ప్రతిరూపమే గాని అన్యముకాదు (వ్యాసముని)

7) గాయత్రి వరము నిచ్చునది. పవిత్ర మనర్చునది (అధర్వవేదం)

8) గాయత్రి వేదముల సారము గాయత్రిని బ్రహ్మయొక్క ముఖద్వారమని గ్రహించవలయును. (మనుస్మృతి)

9) గాయత్రీ మంత్ర పఠనము ముల్లోకము లందును విజయము చేకూర్చును (ఉపనిషత్)

10) శీతలమునకు వేడియు, వర్షమునకు మేఘమును, మెఱుపునకు ఉఱుములును, ప్రాణికి అన్నమును, యజ్ఞమునకు దక్షిణము, వాయువునకు ఆకాశమును, ఎవ్విధముగ అవినాభావ సంబంధము కలిగియున్నవో అటులనే గాయత్రికి-సావిత్రి-పరమేశ్వరునికి సంబంధము కలదని తెలియదగును. (గోవధ బ్రాహ్మణము)

11) ఒక సంవత్సరకాలం ప్రతిదినం ఉసిరిగ రసం త్రాగుతూ గాయత్రి మంత్రము జపించునతడు 116 సం॥లు జీవించగలడు. (చరకుడు)

12) స్తుతి నిపాతమున బ్రాహ్మణ కర్మ విధానమను వర్ణించుచు గౌతమ బుద్ధుడు వేదమునకు ప్రాముఖ్యమొసగి అట్టి వేదాధ్యయనమునందు గాయత్రీ మంత్రమునకు మిగుల విశేష మొసగెను.

13) గాయత్రీ సర్వశేష్ఠ మంత్రము. గురుమంత్రము. దీనిని అందరూ జపించుచు వచ్చిరి. (మహర్షి దయానంద సరస్వతి)
14) గాయత్రీ స్మరణ వలన గొప్పశక్తి కలుగును. (శ్రీరామకృష్ణపరమహంస)
15) హిందువులు విగ్రహారాధకులురారు. ఏలయన వారి ధ్యేయము గాయత్రి, ఈ మంత్రమున 'తత్' క్ష (అ) శబ్దమే ఒక పరోక్ష (invisible) సృష్టికర్త-అనగా సవిత వంకకు సంకేత మొనర్చుచున్నది. అనేకులీ మంత్ర మును సూర్యోపాసనా మంత్రముగ నడుపు చున్నారు. కాని అది సరికాదు. ఏలయన సవితా శబ్దము సృష్టికర్తయైన ఈశ్వరునే బోధించుచున్నది. ఇదియునుగాక ఈ మంత్రమున జ్ఞానము - బుద్ధి నిమిత్తమే ప్రార్థన కలదు. కావున నా జ్ఞాన ప్రదాత జడసూర్యుడెన్నటికిని కాజాలడు. ఇంతేకాదు, ఇందొక గొప్ప విశేషము కలదు. ఏమన : ఈ మంత్రమందు గల 'నః' శబ్దము సమాజ వాచకమై యున్నది. కాన స్త్రీ, పురుషాది మానవమాత్రులందరికి దీనిని జపింప అధికారముగలదు. ఇట్లు మన పూర్వులు విగ్రహారాధకులు కారనియు, నిరాకార ఈశ్వరునే ధ్యానించుచుండిరనియు, ఈ నిరాకారధ్యానమునకు ముఖ్యసాధనము గాయత్రీ మంత్రమనియు స్త్రీ, పురుషులకు గాయత్రీమంత్రము జపించునధికారము కలదనియు స్పష్టమగుచున్నది."

(-శ్రీ స్వామి వివేకానంద)

16) క్రైస్తవ మతమునకు క్రీస్తు దక్క మరెద్దియునులేదు. ముస్లిము మతమునకు హజరత్ మహమ్మదు దక్కమరెద్దియు లేదు. బౌద్ధమతమునకు బుద్ధుడుగాక మరేమియు లేదు. ఈ పురుషులే వారివారి ధ్యేయము. అనగా ఈ పురుషులు దక్కవారికి ధ్యానింప దగిన దేదియు లేదనుట. నేను క్రైస్తవుడనే అయినను సత్యము చెప్పుటలో నాకెట్టి సంశయమును లేదు. హిందువుల యొక్క ధ్యేయము 'గాయత్రి' ఇది లేకుండ ఋషులు గాని, మునులు గాని, మహాపురు షులుగాని జీవింప జాలరు. హిందూమతము ఏ మానవ వ్యక్తి విశేషముపై ఆధారపడి యుండలేదు. ఈ గాయత్రి ద్వారా తిన్నగ పరమేశ్వరుడు నుండియే వారు జ్ఞానమును బడయుగలుగు చున్నారు. (-సర్ మోనియర్ విలియంస్)
17) గాయత్రి కామరుచి నుండి రామరుచి (పరమాత్మ ధ్యానము)లో నిమ గ్నము చేయును (స్వామి రామతీర్థ)
18) వర్తమాన చికిత్సాపద్ధతి సర్వ విధముల ధర్మరహిత మయ్యెను. నిధి ప్రకారము ప్రతిదినము గాయత్రీమంత్ర జపముచేయు వాడు ఎన్నటికిని రోగగ్రస్తుడు కాజాలడు పవిత్రమైన ఆత్మయే పరిశుద్ధమైన శరీరమును నిర్మింపగలుగుచున్నది. ధార్మిక జీవన నియ మము యథార్థముగా శరీరాత్మ లను కాపాడగలదని నానిశ్చితాభి ప్రాయము.

(-మహాత్మాగాంధి)

18) కుమార్గము నుండి సన్మార్గమువైపు నడువవలయుననుకున్నచో గాయత్రీమంత్రో పాసన వేయుము. గాయత్రీ మంత్రజపం వల్ల పాపపంకిలము దూరమగుచున్నది. మను జుడు ఈశ్వరుని సమీపమునకు ఏ విధముగా చేరగలుగుతాడో అతని కాప్రేరణ గాయత్రి వలన లభిస్తుంది.

(-లోకమాన్య బాలగంఘాధర తిలక్)

19) గాయత్రిలో మనుష్యుని ఈశ్వర విశ్వాసి-అస్తికునిగా మార్చునట్టి మహాశక్తి గలదు. గాయత్రీ మంత్రం ఎలా ఆత్మను పరమాత్మతో లీనము చేసి అతని దర్శన భాగ్యము కలిగించుచున్నదో అలాగే ప్రపంచ మందలి సమస్త పదార్థములను యిచ్చు చున్నది. దీనికంటే అధిక శక్తిశాలి అయిన మంత్ర మును నేను చూడలేదు.

(-పండిత మదన మోహన మాలవీయ)

21) ఆత్మ జ్ఞానము, ఆత్మనియంత్రణ, ఆత్మ సమర్పణ మార్గమే యోగము యొక్క మార్గము. గాయత్రీ మంత్రము నందు ముఖ్యముగా ఈ మార్గమే ఉపదేశింపబడినది. ప్రాపంచిక సమస్త దుఃఖములనుండి విముక్తి పొందుటకు వాస్తవిక యోగమార్గము ద్వారా మోక్షప్రాప్తికిని మార్గము గాయత్రియందు వివరింపబడియున్నది. కావున అధ్యాత్మిక సాధకులకు ముక్తి కేవలము గాయత్రీ మంత్రము యొక్క నిరంతర జపముద్వారా కలుగగలదు. (-శ్రీ అరవిందయోగి)
22) ఇహపరలోకములందు గాయత్రి కంటె పవిత్రమైన వస్తు వెద్దియు లేదు. వేదవేదాంగములను చదువుటవలన కలుగు ఫలితమే గాయత్రీమంత్ర జపమువలన లభించుచున్నది. గాయత్రిని ముప్పూటల జపించుటనే శుభము కలుగుచున్నది. ఈ వేదమంత్రము పాపముల నాశమొనర్చి ఉత్తమ ఆరోగ్య, సౌందర్య, వ్రత, వీర్య, బ్రహ్మవర్చస్సుల నొసగెడిదై యున్నది.

(-స్వామి శివానంద సరస్వతి)

23) సూర్యుడు తన కాంతికిరణములచే పగటిని ఎట్లు చేయుచున్నాడో అదే విధముగా సవితాదేవి గాయత్రీ మంత్రమును ధ్యానిఇచు వారి హృదయమున ఆత్మను ప్రకాశింప చేయును. (-స్వామి ప్రభుఆశ్రిత)
24) "ఆయన (స్వామి విరజానంద సరస్వతి) గృహమును వీడి అడవి మార్గమున నడచి ఋషీ కేశమునకు చేరెను. అచట మూడేండ్లు గంగానదిలో నిలబడి బాగుగా గాయత్రీ మంత్ర జపము చేసెను. అంతః కరణరూప చక్షువు వారికి తెలుపబడినది. అనంతరము కూడ రుషీకేశ నిర్జనారణ్యమున తపమొనర్చు చుండ ఒకనాటి రాత్రి ఆయనకు 'నీకు కావలసినది లభించెను. కాన నీవిక ఇచటి నుండి వెళ్ళి పొమ్ము' అని స్వప్నములో వినన య్యెను. అప్పటి కాయన వయస్సు 18 సంవత్సరములు, పిమ్మట హరి ద్వారము వచ్చి అట శ్రీ స్వామి పూర్ణానంద సరస్వతి వలన సంన్యాసము తీసికొనెను". (ఇట్లు గాయత్రీ జపము వలన విరజానందునికి అలౌకిక ఆత్మబలము, విద్య లభించెనని చెప్పబడు చున్నది.) (-శ్రీ పం. చిమ్మన లాల్‌జీ రచించిన "సరస్వతీంద్ర జీవితము")
25) "ఒక సాధారణ బాలకుడు తన పాఠమునెప్పటికప్పుడే మరచి పోవుచుండెను. అందువలన అతని గురువు కుపితుడై పై పాఠములను చెప్పుటమానివైచెను. అంతట అతడు గాయత్రీ జపము చేయనారంభించెను. కొంతకాలమునకు దాని ప్రభావముచే శక్తి శాలియై మహర్షిపాణిని యను నామముతో ప్రసిద్ధుడై అమూల్య వ్యాకరణ మును రచించెను. అది వేదమునకు అద్వి తీయ టీకా తాత్పర్యముల వెలయించుచు 'అష్టాధ్యాయీ' అను పవిత్రనామముతో విఖ్యాతమై యున్నది.

ఇటువంటి మహిమాన్వితము, ఉత్త మోత్తము, వేదమంత్రము అయిన గాయత్రీ మంత్రాన్ని సమస్త మానవులు నిరంతరం స్మరించి జ్ఞాన విజ్ఞానములను పొంది సఫల మనోరథులై ధర్మ, అర్థ, కామ, మోక్షాలను సాధింతురు గాక ! భగవంతుడు అందుకు తగిన శక్తి యుక్తలను మనకు ప్రసాదించు గాక !

Dateof Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month
आर्य जीवन 03-01-2019 Registered-Reg. No. HD/783/2018-20 RNI No. 52990/93

# ఆర్య జీవన్

హిందీ - తెలుగు ద్విభాషా పక్ష పత్రిక

Editor: **Vithal Rao Arya**, M.Sc. LL.B., Sahityaratna
Arya Prathinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad-95.
Phone No. 040-24753827, 66758707, Fax: 040-24557946.
Annual Subscription Rs. 250/- సంపాదకులు - విఠల్ రావు, మంత్రి సభ ·

To,







ఆధునిక యాంత్రిక యుగములో విద్యార్థుల నైతిక విలువలను పెంపొందించడానికి పండితుల ద్వారా శిశు నుండి ఏడవ తరగతి వరకు పాఠ్యప్రణాళికను రూపొందించడం జరిగినది. ఈ పాఠ్యప్రణాళిక ద్వారా విద్యార్థుల బౌద్ధిక వికాసాన్ని మరియు వైదిక సంస్కృతి యొక్క ఔన్నత్యాన్ని కోరుకుంటూ ఆచరణాత్మక నిర్మాణం కొరకు

శ్రీ పండిత విశ్వమిత్ర గారు మరియు ప్రొ॥ విఠల్ రావు ఆర్య గారు రచించిన

**"మనుర్భవ"** పుస్తకములను (1-2 భాగాలను)

ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ ద్వారా సప్తమ ముద్రణ చేయించి దీపావళి పర్వదినమున ఆవిష్కరణ సభాధ్యక్షుల ద్వారా చేయబడినవి.

ఈ సందర్భమున ఈ రెండు పుస్తకాలకు *20* శాతం తగ్గింపు మకరసంక్రాంతి వరకు ఇవ్వడం జరుగుతున్నది. కావున జనులు అధిక సంఖ్యలో ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకొనగలరు.

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor :* Vithal Rao Arya • Email : acharyavithal@gmail.com, Mobile : 09849560691
సంపాదకులు : శ్రీ విఠల్‌రావు మంత్రి సభ, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర. -తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-95. Ph: 040-24753827, Email : acharyavithal@gmail.com
संपादक : श्री विठ्ठलराव मंत्री सभा ने सभा की ओर से आकृति प्रिन्टर्स में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशक: आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-95.